క్లుప్తంగా

మండుటెండలో చిన్నారుల అవస్థలు

ఆలస్యంగా వచ్చిన ప్రజాప్రతినిధులు



కొత్తపల్లి జెడ్పీ పాఠశాలలో మిట్ట మధ్యాహ్నం ఎండలో విద్యార్థుల అవస్థలు

కొత్తపల్లి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన వేడుకలకు హాజరుకావాల్సిన ప్రజాప్రతినిధులు, నాయకులు సమయానికి హాజరుకాలేదు. కార్యక్రమం ఆలస్యం కావడంతో ఉదయం నుంచి విద్యార్థులు మండుటెండలోనే నిలిచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకూ విద్యార్థులు ఎండలోనే ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల పంపిణీ

సామర్లకోట: కెనరా బ్యాంకు స్థానిక అధికారులు గురువారం ఉత్తమ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందజేశారు. విద్యార్థులను ప్రోత్రహించే కార్యక్రమంలో భాగంగా స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌ను ఎంపిక చేశామని బ్యాంకు మేనేజరు ఆర్ విజయానంద్ తెలిపారు. దీనిలో భాగంగా ఐదుగురు విద్యార్థులకు రూ.21 వేల నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమానికి హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ అధ్యక్షత వహించారు. కౌన్సిలర్ బలుసు వాసు, బ్యాంకు అధికారి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సత్కారం

సామర్లకోట: జి.మేడపాడు పంచాయతీ వద్ద వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మోరంపూడి శ్రీరంగనాయకులు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులను సత్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి శ్రమించే పారిశుధ్య కార్మికులను సత్కరించడం ద్వారా ప్రజలలో అవగాహన పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పటాని దేవి, పంచాయతీ కార్యదర్శి ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు రేపు అంతరాయం

సామర్లకోట: పట్టణంలో శనివారం ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఏవీఎస్‌డీఎస్ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా రాజీవ్ గృహకల్ప, ప్రభుత్వాస్పత్రి ఏరియా, గణపతినగరం, పెదపులి చెరువు ఏరియా,, లారీ యూనియన్ ఆఫీసు, గాంధీనగర్, అమ్మాణమ్మ అపార్టుమెంట్, టిడ్కో గృహ సముదాయం, మాజేటినగర్, భాస్కర్‌నగర్, సాయినగర్, మెహర్ కాంప్లెక్స్ ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

ఇన్‌చార్జి సర్పంచ్‌గా సర్వేశ్వరరావు

సామర్లకోట: వీకే రాయపురం ఇన్‌చార్జి సర్పంచ్‌గా గొల్లపల్లి సర్వేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. సర్పంచ్‌గా ఎన్నిక అయిన మోర్త పూర్ణిమ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, కాకినాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విదితమే. ఈ మేరకు డీపీఓ భారతి సౌజన్య ఉప సర్పంచ్ గొల్లపల్లి సర్వేశ్వరరావుకు ఇన్‌చార్జి సర్పంచ్ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం ఆయన పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఎంపీటీసీ శివకోటి శివరామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి వై శ్రీహరి, మాజీ సర్పంచ్ కుర్రా నారాయణస్వామి తదితరులు సర్వేశ్వరరావుకు అభినందనలు తెలిపారు.

నల్ల జెండాలతో నిరసన

కొత్తపల్లి: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును నిరసిస్తూ వాకతిప్పలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం మాల మహానాడు నాయకులు నిరసన తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని బ్లాక్‌డేగా పాటిస్తూ నల్లబ్యాడ్జీలు, జెండాలతో నిరసనలో పాల్గొన్నారు. సంఘ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల రాంజీకుమార్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ తీర్పుకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుందన్నారు.

అంబేడ్కర్ విగ్రహం వద్ద..

పిఠాపురం: ఎస్సీ వర్గీకరణ తీర్పుని నిరసిస్తూ ఏపీ మాల మహానాడు నాయకులు గురువారం బ్లాక్ డే నిర్వహించారు. పిఠాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. పట్టణంలో బైకు ర్యాలీ చేశారు. ఎస్సీల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ పిఠాపురం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేసారు. సంఘ అధ్యక్షులు గుబ్బల రాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వెనుకబాటు తనంపై ఎస్సీ కులాలకు ఒక సమూహంగా ఉండకుండా, ఉపకులాలుగా వర్గీకరించడానికి రాష్ట్రాలకు అధికారాలు ఇవ్వడం వల్ల దేశ సమగ్రతకు నష్టం చేకూరుతుందన్నారు.



సామర్లకోట సామాజిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప



సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ వేణుగోపాల్



సామర్లకోట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న చైర్‌పర్సన్ తదితరులు



సామర్లకోట ఎంపీడీఓ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు

దశదిశలా త్రివర్ణ శోభ

- వాడవాడలా ఘనంగా జాతీయ పతాకావిష్కరణలు
- మున్సిపాలిటీల్లో సంబరాలు
- జెండా ఎగురవేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు



సామర్లకోట రైల్వే స్టేషన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న స్టేషన్ మేనేజరు రమేష్



సామర్లకోట తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి



పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న ఆర్డీఓ జేఎస్ రామారావు



పతాకావిష్కరణ చేస్తున్న పెద్దాపురం ఎంపీపీ సత్యవతి

సామర్లకోట: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం వాడవాడలా ఘనంగా జరిగాయి. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజా సంఘాల నాయకులు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప స్థానిక గాంధీ చౌక్, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో జెండాను ఆవిష్కరించారు. ఆస్పత్రి ఇన్‌చార్జి డాక్టర్ అమల అధ్యక్షత వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ జెండా ఎగురవేశారు. అక్కడి నుంచి కోలాట ప్రదర్శనతో మెప్మా కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీని చైర్‌పర్సన్ ప్రారంభించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఎంతో మంది త్యాగాలతో సాధించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందేలా యువత బాధ్యత వహించాలన్నారు. ఈ సందర్భంగా గాంధీ, జాతీయ నాయకుల విగ్రహాలకు నివాళులర్పించారు వైస్ చైర్మన్లు ఊజా జాన్‌మోజెస్, గోకిన సునేత్రాదేవి, కమిషనర్ జాస్తి రామారావు కౌన్సిలర్లు, అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలో ప్రిన్సిపాల్ జె.వేణుగోపాల్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద గాంధీ, అంబేడ్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసిన ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెట్పీటీసీ ఎలిశెట్టి అమృత, ఎంపీడీఓ ఎస్‌డీ శ్యామ్‌సుందర్, ఈఓపీఆర్డీ కర్రి హరికృష్ణసత్యారెడ్డి, ఎంఈఓలు వై శివరామకృష్ణయ్య, పి పుల్లయ్య, ఎంపీటీసీలు, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి, పోలీసు స్టేషన్‌లో మూర్తి, రైల్వే స్టేషన్‌లో స్టేషన్ మేనేజరు ఎం రమేష్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ ఈ లక్ష్మి, వీబీఆర్‌ఐలో ఏడీ సూర్యకుమారి, మండల పశువైద్య కేంద్రంలో ఏడీ కె ప్రమీల జాతీయ పతకాలను ఎగురవేశారు. స్థానిక లయన్స్ క్లబ్ భవనం వద్ద లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఈదల ఈశ్వరకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్ఆర్‌వై ప్రసాద్, జిల్లా చైర్మన్ మేకా శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోను విద్యా కమిటీ చైర్మన్లు, ప్రైవేట్ విద్యా సంస్థల్లో పాఠశాలల కరస్పాండెంట్లు జాతీయ పతాకాలను ఎగుర వేశారు.



శాఖా గ్రంథాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మంగతాయారు

రెపరెపలాడిన జాతీయ పతాకం

పెద్దాపురం: మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. పెద్దాపురం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ జేఎస్ రామారావు, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ లతాకుమారి, డీఎల్పీఓ కార్యాలయంలో డీఎల్పీఓ బాలామణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మౌనిక, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పెంకే సత్యవతి పతాకాష్కరణ చేశారు. వైస్ ఎంపీపీ మిరియాల రాజా, ఎంపీడీఓ ఎం.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు. అలాగే వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీఏ దైవకుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ ఉష, మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్‌తో కలిసి మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసీ మంగతాయారు, నవోదయ విద్యాలయలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య, శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసీ మంగతాయారు పతాకావిష్కరణలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. మండలంలోని పులిమేరు శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు అంబరాన్నంటాయి. ప్రిన్సిపాల్ రాయవరపు సత్య ఆధ్వర్యంలో డైరెక్టర్ రాయవరపు వీరబాబు పతాకావిష్కరణ చేశారు. విభిన్న ప్రతిభాంతులైన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ది పెద్దాపురం మండల పాస్టర్ల వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షులు నంగిన శామ్యూల్ సుదీప్ ఆధ్వర్యంలో పాస్టర్లు పతాకావిష్కరణ చేశారు,



జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న పెద్దాపురం మండల పాస్టర్లు



గొల్లప్రోలులో పతాకావిష్కరణ చేస్తున్న నగర పంచాయతీ చైర్‌పర్సన్ గంద్రేటి మంగతాయారు



గొల్లప్రోలులో పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ అరిగెల అచ్చియ్యమ్మ



పిఠాపురం కోర్టుల సముదాయంలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న న్యాయమూర్తులు



పిఠాపురంలో జాతీయ పతాకానికి వందనం సమర్పిస్తున్న ఎమ్మెల్సీ హరిప్రసాద్



మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎంపీపీ కారే సుధ

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



పిఠాపురంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తున్న మాజీ ఎంపీ వంగా గీత



గొల్లప్రోలులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పిఠాపురం: స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలు గురువారం పిఠాపురం నియోజకవర్గంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లోనూ కనీవినీ ఎరుగని రీతిలో త్రివర్ణపతాకాలు రెపరెపలాడాయి. కాకినాడ మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంగా గీత పిఠాపురం పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అందరు పర్యావరణాన్ని రక్షించడానికి కృషి చేయాలని, వన సంరక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. వివిధ పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం, కబడ్డీ, ఖోఖో, క్రికెట్ వంటి క్రీడలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. పిఠాపురం, గొల్లప్రోలులో బీజేపీ నాయకులు పసుపులేటి సత్యనారాయణ, చిట్టా మధు తదితరుల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పిఠాపురం చిన్నమాంబ పార్కు, గొల్లప్రోలు మండలం చేబ్రోలు జనసేన కార్యాలయంలో ఎమ్మెల్సీ హరిప్రసాద్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. పిఠాపురం, గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీపీలు కన్నాబత్తుల కామేశ్వరరావు, అరిగెల అచ్చియ్యమ్మ, గొల్లప్రోలు, పిఠాపురంల్లో జెడ్పీటీసీలు వులవకాయల నాగలోవరాజు, బుర్రా అనుబాబు, పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీల్లో చైర్‌పర్సన్లు గండేపల్లి సూర్యావతి, గంద్రేటి మంగతాయాలు పిఠాపురం సర్కిల్, పిఠాపురం, పట్టణ, రూరల్, గొల్లప్రోలు, పోలీసు కార్యాలయాల్లో సీఐ శ్రీనివాస్, ఎస్సైలు జాతీయ పతాకాలను ఎగుర వేసారు. నియోజకవర్గ పరిధిలో మహిళా సంఘాల ప్రతినిధులు, ఆస్పత్రులు, పశు వైద్యశాలల వద్ద వైద్యులు, సీపీఎం, సీపీఐ, వివిధ ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధులు తమ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వివిధ ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిఠాపురం కోర్టుల సముదాయంలో 12వ అదనపు జిల్లా జడ్జి ఏ వాసంతి, జూనియర్ సివిల్ జడ్జి ఎం విజయరామేశ్వరి, సబ్ జడ్జి ఎం బాబు తదితరుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి.

మువ్వన్నెల శోభ

కొత్తపల్లి: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కారే సుధ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. జెడ్పీటీసీ గుబ్బల తులసీకుమార్, వైస్ ఎంపీపీ చెట్టుబత్తిన సురేష్‌కుమార్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, ఎంపీడీఓ వెంకటనారాయణ, ఈఓపీఆర్డీ భాస్కరరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. కొత్తపల్లి పోలీసు స్టేషన్‌లో ఎస్సై స్వామినాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చిన్నారావు ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, జెడ్పీ, ఎంపీపీ, ఎంపీయూపీ పాఠశాలలతో పాటు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయల వద్ద సర్పంచులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

పండగలా స్వాతంత్ర్య వేడుకలు: ఎమ్మెల్సీ

కొత్తపల్లి: ప్రజలంతా పండగ వాతావారణంలో స్వాతంత్ర్య దినోత్సవాలను నిర్వహించుకున్నారని ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ అన్నారు. స్థానిక జెడ్పీ పాఠశాలలో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన పలువురు విద్యార్థులకు దాతలు సమకూర్చిన నగదు పారితోషకాలను అందజేశారు. పలువురు స్వాతంత్ర్య యోధుల వేషధారణలను విద్యార్థులు ప్రదర్శించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. ఎంఈఓ వేణుగోపాల్, పాఠశాలల నిర్వహణ కమిటీ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అధికారులు, సిబ్బందికి ఉత్తమ అవార్డులు













డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న పెద్దాపురం ఆర్డీఓ జేఎస్ రామారావు, సీఐ శ్రీనివాస్, డీఎల్పీఓ బాలామణి, మున్సిపల్ ఆర్‌ఐ సుబ్రహ్మణ్యం, అటెండర్ అప్పారావు, సామర్లకోట మండల ప్రజాపరిషత్ సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్

పెద్దాపురం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెద్దాపురంలో విధులు నిర్వర్తిస్తున్న పలువురు జిల్లా అధికారులు ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. కాకినాడ జిల్లా పేరెడ్ గ్రౌండ్‌లో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కల్యాణ్, కలెక్టర్ షాన్ మోహన్ చేతుల మీదుగా గురువారం పెద్దాపురం ఆర్డీఓ జె.సీతారామారావు, డీపీఓ బాలామణి, మున్సిపల్ ఆర్‌ఐ సుబ్రహ్మణ్యం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అప్పలరాజు తదితరులు అవార్డులను అందుకున్నారు.

సామర్లకోట: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ డి.చంద్రశేఖర్, ఆఫీస్ సబార్డినేట్ వై.అప్పారావు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. కాకినాడలో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

పిఠాపురం సీఐకి అవార్డు

పిఠాపురం: పిఠాపురం సీఐ శ్రీనివాస్ ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.

వరాలివ్వు తల్లీ.. వరలక్ష్మీ మాత

- నేడు వరలక్ష్మీ దేవి వ్రతాలకు సర్వం సిద్ధం
- ధరలు భారమైనా తప్పని పూజలు

సామర్లకోట: మహిళలు ఇష్టంగా చేసే పండగే వరలక్ష్మీ వ్రతం. శ్రావణ మాసం వచ్చిందంటే వరలక్ష్మీ వ్రతానికి మహిళలు నెల రోజుల ముందు నుంచి హడావిడి చేస్తారు. ఇల్లు శుభ్రం చేయడం, ముగ్గులు వేయడం, కొత్త చీరలు, బంగారు ఆభరణాల కొనుగోలు వంటి వాటిలో నిమగ్నమవుతారు. శ్రావణ మాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఆచరించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ వ్రతం చేసుకునే మహిళలు బంగారంతో తయారు చేసిన వరలక్ష్మీ రూపును పూజలో ఉంచుతారు. మహిళల ఆర్థిక స్తోమతను బట్టి బంగారం, వెండి, రాగితో వరలక్ష్మీ రూపులను కొనుగోలు చేస్తారు. బంగారంతో పాటు, పిండి వంటలకు ఉపయోగించే సామగ్రి, పండ్లు, పూల ధరలు మండుతున్నా, ఈ పూజలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

కళకళలాడిన మార్కెట్

పెద్దాపురం నియోజకవర్గంలోని మార్కెట్లు మహిళల సందడితో కళకళలాడాయి. పెద్దాపురం మున్సిపాలిటీ లో మెయిన్ రోడ్డు వెంబడి వరలక్ష్మీ వత్రాలకు ఉపయోగించే పత్రి, పూలు, పండ్లు, పసుపు, కుంకుమ విక్రయించే షాపులు ఏర్పాటు చేశారు. అదే విధంగా సామర్లకోటలో స్టేషన్ సెంటర్, మఠంసెంటర్లు మహిళలతో కిటకిటలాడాయి.



సామర్లకోటలో పండ్లు, పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న మహిళలు

వ్రతాలకు సంబంధించిన పత్రి, ఫొటోలు, పండ్లు, పువ్వులు, లక్ష్మీదేవి రూపులు కొనుగోలు చేయడానికి మహిళలు మార్కెట్‌కు తరలివచ్చారు. వరలక్ష్మీ వ్రతం చేసే మహిళలు తప్పనిసరిగా చేమంతితో పూజలు చేసి, ఆ పూలతో తోరాలు తయారు చేసి చేతికి కట్టుకుంటారు.

స్వాతంత్ర్యం రోజునే కుతంత్రం

- వార్డు సచివాలయాల్లో వేడుకలకు మంగళం
- వైఎస్సార్ సీపీ సభ్యులకు అవకాశం లేకుండా చేయడమే లక్ష్యం!



స్వాతంత్ర్య వేడుకలు లేక మూతపడిన పిఠాపురంలో వార్డు సచివాలయం

పిఠాపురం: స్వాతంత్ర్యం రోజునే కూటమి కుతంత్రం బయటపడింది. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య పాలనలో భాగంగా గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వార్డు సచివాలయాలలో స్వాతంత్ర్య వేడుకలకు మంగళం పలికింది కూటమి ప్రభుత్వం. ప్రస్తుతం పదవులలో ఉన్న వైఎస్సార్ సీపీ సభ్యులకు అవకాశం లేకుండా చేయడమే లక్ష్యంగా వార్డు సచివాలయాలలో స్వాతంత్ర్య వేడుకలకు అవకాశం లేకుండా చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పిఠాపురం, గొల్లప్రోలు నగర పంచాయతీలలో ఉన్న వార్డు సచివాలయాల్లో ఏటా ఆయా కౌన్సిలర్ల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదంటూ అధికారులు వార్డు సచివాలయాల వద్ద స్వాతంత్ర్య వేడుకలకు అవకాశం లేకుండా చేశారు. సిబ్బంది అంతా మున్సిపల్ కార్యాలయాల వద్ద జరిగే వేడుకల్లోనే పాల్గొనాలంటూ హుకుం జారీ చేశారు. దీంతో సిబ్బంది సచివాలయాలకు తాళాలు వేసి వెళ్లిపోయారు. అన్ని సచివాలయాలు నిర్మానుష్యంగా మారడంతో స్థానికులు ముక్కున వేలేసుకున్నారు. మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో మెజారిటీ సభ్యులు వైఎస్సార్ సీపీ నేతలు ఉండడంతో వారి ద్వారా జెండా వందనం జరగకూడదనే ఉద్దేశంతోనే ఈ చర్యలకు పూనుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అన్ని వార్డుల్లోను ఎంతో వేడుకగా పిల్లాపాపలతో ఆనందంగా జరపాల్సిన వేడుకను నిలిపివేయడంపై పట్టణ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

రూ.10 లక్షలతో పార్కు అభివృద్ధి

సామర్లకోట: ఇస్మాయిల్‌నగర్‌లో రూ.10 లక్షలతో పార్కు అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. గురువారం స్థానిక ఇస్మాయిల్ నగర్ లేఅవుట్‌లో నిరుపయోగంగా ఉన్న పార్కు స్థలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె రామారావు, శ్రీరామ్‌పార్కు అభివృద్ధి కమిటీ నాయకులు తోటకూర సాయిరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శతాబ్ది పార్కుకు పూర్వ వైభవం

పెద్దాపురం: పట్టణంలోని శతాబ్ది పార్కుకు పూర్వ వైభవం తెస్తామని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. గురువారం రాత్రి శతాబ్ది పార్కును ఆయన పునఃప్రారంభించారు. కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, మహారాణి సత్రం మాజీ చైర్మన్ తూతిక రాజు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.